# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్
# మోడల్ పేపర్

సమయం : 2 ½ గం॥

విద్యార్థి పేరు : ......................	విషయం : సాంఘికశాస్త్రం

రోల్ నెంబర్ : ......................	తరగతి : 6వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | మొత్తంపై గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | |

## I. భావనల అవగాహన

1. గణమంటే ఏమిటి? రాజులు పాలించిన రాజ్యాలకు, వీటికి తేడాలు ఏమిటి?
2. రైతు టోకు దుకాణాల్లో అమ్మడం కంటే రైతు బజారుల్లో అమ్మడం లాభదాయకం ఎందుకు?
3. కొండ రెడ్లు అడవుల ద్వారా ఎలా ప్రయోజనాలు పొందుతున్నారు?
4. సలకం చెరువు లాంటి ప్రాంతములో వ్యవసాయం లాభదాయకమైన వృత్తి అని మీరు భావిస్తున్నారా? ఎందుకు?
5. భూమిపై ఉన్న వాస్తవ దూరాన్ని మాన చిత్రంలో ఎందుకు తగ్గించాలి?

## II. చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం.

మీ పాఠ్య పుస్తకములోని పేజీ నెం. 62 లోని "ఒప్పంద వ్యవసాయం" అనే పాఠ్యభాగము చదివి ఈ క్రింది ప్రశ్నకు జవాబు వ్రాయండి.

6. చిన్న రైతులు పంటకోత సమయాలలో కూలీలుగా పనిచేస్తున్నారు. ఎందువల్ల?

## III. సమాచార నైపుణ్యము

7. **ప్రాజెక్టు పని :** మీ ప్రాంతములో తిరిగే కూరగాయల వ్యాపారులను కలిసి వారి యొక్క పనిని, జీవన విధానాన్ని సమస్యలను తెలుసుకొని ఒక నివేదికను తయారు చేయండి.

(ఈ ప్రాజెక్టు పనిని విద్యార్థులందరిచే నిర్వహింపజేసి, పిల్లలు అందరికి వ్యక్తిగత గ్రేడులు ఇవ్వవలెను.)

8. కింది సమాచారాన్ని పరిశీలించి దిగువ నివ్వబడిన ప్రశ్నలకు జవాబులివ్వండి.

ఇంద్ర ఒక ఎండు మిర్చి వ్యాపారి. ఆమెది చౌటుప్పల్‌కు 50 కి.లో మీటర్లల దూరంలో గల కట్టంగూర్ గ్రామం. ఒక వారంలో ఆమె 4 సంతలకు, 3 పెద్ద గ్రామాలకు వెళ్ళి ఎండుమిర్చి అమ్ముతుంది. ఆమె ఒక వారపు కార్యక్రమం ఈ దిగువన ఇవ్వబడింది.




i. ఇది ఎవరి "ఒక వారపు కార్యక్రమం"?

ii. ఆమెకు ఏ రోజున సెలవు కలదు?

iii. ఆమె తన సొంత ఊళ్ళో ఏ రోజున ఎండుమిర్చి అమ్ముతుంది?

iv. ఆమె వారంలో ఎన్ని రోజులు సంతలకు హాజరవుతుంది?

v. మంగళవారం నాడు ఎండు మిర్చి అమ్ముకోడానికి ఆమె ఎక్కడకు వెళుతుంది.

## IV. కారణ కారక సంబంధాలు

9. ప్రస్తుత ప్రభుత్వం వృత్తి పనుల వారి మీద ఏ విధంగా పన్నులు వేస్తుంది? మహాజన పదాలలోని పన్నుల విధానం, ఇదీ ఒకటేనా?

10. వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించాల్సిన అవసరం ఉందని మీరు భావిస్తున్నారా? ఎందుకు?

11. వడ్డీ వ్యాపారుల కంటే స్వయం సహాయక బృందం నుంచి అప్పు పొందడం ఎందువల్ల లాభదాయకం?

## V. పటనైపుణ్యాలు

12. మీకు ఇవ్వబడిన భారతదేశ పటములో ఈ కింది జన పదాలను గుర్తించండి.

    ఎ. మగధ   బి. కురు   సి. గాంధార   డి. అంగ   ఇ. పాంచాల

13. పాఠ్యపుస్తకములోని పేజి నెం. 20లో గల ఆంధ్రప్రదేశ్ పటం ఆధారంగా ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

    ఎ. ఆంధ్రప్రదేశ్‌కు దక్షిణముగా ఉన్న సరిహద్దు రాష్ట్రం ఏది?

    బి. ఆంధ్రప్రదేశ్‌కు తూర్పు సరిహద్దును తెలపండి?

    సి. కర్ణాటకకు దగ్గరగా ఉన్న (2) రాతిచిత్ర కళా స్థావరాలు వ్రాయండి.

    డి. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు రాష్ట్రాలు ఎన్ని?

    ఇ. ఈ పటము దేని గురించి తెలుపుతుంది.

## VI. ప్రశంస / అభినందన

14. గిరిజన సమాజంలో తర తమ బేధాలకు అతీతముగా నిర్ణయాలు తీసుకొనే స్వభావము నేటికీ ఆదర్శనీయమే! వాఖ్యానించండి.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్
# మోడల్ పేపర్

సమయం : 2 ½ గంII

విద్యార్థి పేరు : ...................... విషయం : సాంఘికశాస్త్రం

రోల్ నెంబర్ : ...................... తరగతి : 7వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | మొత్తంపై గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | |

---

## I. భావనల అవగాహన

1. నీటి ఆవిరి నుండి మేఘాలు ఎలా ఏర్పడతాయో వివరించండి.
2. తప్పుగా ఉన్న వాక్యాలను సరిచేయండి.

   ఎ. నీరు మైదానాల నుండి పీఠభూములకు ప్రవహిస్తుంది.

   బి. మైదానాలలో ఇసుక, కంకర పొరలున్నాయి.

   సి. భూగర్భ జలాలు ఎప్పుడూ ఎండిపోవు.

   డి. తీరప్రాంతాలలో బావులను తవ్వడం సులభం.
3. పోటు పాటుల ఉపయోగాలను తెలపండి.
4. ఓడ రేవులను లోతైన సముద్రపు భాగంలో, ఆఖాతాలలో ఎందుకు నిర్మిస్తారు?
5. నైజీరియన్ల ఆహార మరియు వాణిజ్య పంటలను ఉదహరించండి.

## II. చదివిన దానిపై అవగాహన మరియు వివరించి చెప్పడం.

మీ పాఠ్య పుస్తకం 7వ పాఠంలో 70వ పేజీ 2వ పేరా నుండి 71వ పేజీ మొదటి పేరా వరకు గల బానిసల వర్తకం గురించి చదివి క్రింది ప్రశ్నకు వివరంగా జవాబు ఇవ్వండి.

6. అమెరికా వారికి బానిసలు ఎందుకు అవసరమయ్యారో తెలిపి బానిసల స్థితిగతులను వర్ణించండి.

## III. సమాచార నైపుణ్యము

7. మత్స్యకారుల జీవన విధానం మీద చిత్రాలను సేకరించి ఆల్బం తయారు చేయడం (4వ పాఠం) అనే ప్రాజెక్టును పిల్లలతో నిర్వహింపజేసి, వారు చేసిన పనిని బట్టి తగిన గ్రేడులను ఇవ్వవలెను.
8. ఫ్రాన్సులోని వ్యవసాయ సంబంధ అంశములను గురించి తెలిపే ఒక పట్టిక ఈ కింద ఇవ్వబడింది. దీని ఆధారంగా మీ ప్రాంత వ్యవసాయ సంబంధ అంశాల గురించి ఒక పట్టికను తయారు చేయండి.

| క్ర.సం | ఫ్రాన్సు | వివరాలు |
|---|---|---|
| 1 | కాలములు | చలికాలం, వసంతకాలం, వేసవికాలం, శరత్కాలం |
| 2 | పంటలు | - ముఖ్య పంట గోధుమ<br>- ఇంకా మొక్కజొన్న, రే, ద్రాక్ష మొదలగునవి |
| 3 | భూ కమతాల పరిమాణం | - చాలా ఎక్కువ<br>- 50 నుండి 100 ఎకరాలు |

## IV. కారణ కారక సంబంధాలు

9. ఐరోపా వాసుల జీవన విధానం మీద, అట్లాంటిక్ మహాసముద్రం ఎటువంటి ప్రభావం చూపుతున్నది.?
10. ఫ్రాన్సులో పశుసంపదకు సహజ కారకాలు ఎలా దోహదపడుతున్నాయి.
11. భూగర్భజలాలను తిరిగి నింపవలసిన ఆవశ్యకతను గురించి ఆలోచించి రాయండి.

## V. మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన

12. ఇవ్వబడిన యూరప్ రాజకీయ పటంలో క్రింది వానిని గుర్తించండి.

    1. మధ్యధరా సముద్రం 2. పోర్చుగల్ 3. నార్వే 4. ఐస్‌లాండ్ 5. ఇటలీ
13. పాఠ్యపుస్తకం 62వ పేజీ (6వ పాఠం)లో దిగువ భాగాన ఉన్న పోస్టర్‌ను గమనించండి. ఈ పోస్టర్ భావాన్ని వివరించండి.

## VI. ప్రశంస మరియు సున్నితత్వం

14. నైజీరియాలోని సంప్రదాయ దుస్తుల మీద వేసే “కంపాలా డిజైన్” పట్ల మీ అనుభూతిని వివరించండి.

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్
# మోడల్ పేపర్

సమయం : 2 ½ గం॥

విద్యార్థి పేరు : ........................ విషయం : సాంఘికశాస్త్రం

రోల్ నెంబర్ : ........................ తరగతి : 8వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | మొత్తంపై గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | |

---

## I. భావనల అవగాహన

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవహిస్తున్న నదులు, వాటి ఉపనదులను పేర్కొనుము?
2. 1857 తిరుగుబాటుకు కారణాలను వివరింపుము?
3. ప్రజాస్వామ్యమునకు, రాజరికానికి ఉండే తారతమ్యాలను వివరింపుము?
4. ఒక ఉద్యమ దారునికి ఉండవలసిన లక్షణాలు ఏవి?
5. మన దేశంలో యూరోపియన్లు వలసలను స్థాపించుటకు దారిలేసిన పరిస్థితులేవి?

## II. చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం.

పాఠ్యపుస్తకంలోని 180వ పేజీలో గల (IV) సహకార సంఘాలు అను విభాగం (2) రెండు పేరాలు చదివి క్రింది ప్రశ్నకు జవాబు వ్రాయుము.

6. సహకార సంఘాలు తమ లక్ష్యాలను సాధించాలంటే అధిగమించాల్సిన అవరోధాలేవి?

## III. సమాచార నైపుణ్యము

7. కింది పట్టికను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.

| క్ర.సం. | గవర్నర్ జనరల్ | కాలం | సంస్కరణలు |
|---|---|---|---|
| 1 | వారన్ హేస్టింగ్స్ | 1773 - 85 | ద్వంద్వ ప్రభుత్వం రద్దు చేయడం - కంపెనీ ఖజానాను ముర్షిదాబాద్ నుండి కలకత్తాకు మార్చడం. |
| 2 | కారన్ వాలీసు | 1786 - 93 | 1793లో భూమి శిస్తును వేలం వేయు విధానమును రద్దు చేసి, శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశ పెట్టడం. |
| 3 | వెల్లస్లీ | 1798 - 1805 | సైన్య సహకార పద్ధతిని ప్రవేశపెట్టడం |
| 4 | విలియం బెంటింగ్ | 1828 - 35 | సతీ సహగమన నిషేధ చట్టం. బందిపోటు దొంగలను అణచి వేయడం. ఆంగ్ల విద్యను ప్రారంభించడం. |
| 5 | డల్హౌసి | 1848 - 56 | ఇతడు ప్రవేశపెట్టిన రాజ్య సంక్రమణ సిద్ధాంతం 1857 విప్లవానికి కారణమైనది. |

i. సాంఘిక సంస్కరణలు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?

ii. మనదేశంలో గవర్నర్ జనరల్‌గా ఎక్కువ కాలం పనిచేసిన వారెవరు? ఎంత కాలం?

iii. బ్రిటీషు వారు రెవెన్యూ విధానంలో తీసుకు వచ్చిన సంస్కరణలేవి?

iv. 1857 తిరుగుబాటుకు కారణమైన చట్టమేది? వివరించుము?

v. సతీ సహగమన నిషేధ చట్టం గురించి నీకేమి తెలియును?

## ప్రాజెక్టు పని

8. దినపత్రికలలో వచ్చే సమాచారం ఆధారంగా వారం రోజుల ఉష్ణోగ్రతలను సేకరింపజేసి, ఆ వారంలో గల అధిక, అల్ప ఉష్ణోగ్రతలను మరియు సగటు ఉష్ణోగ్రతను నమోదు చేయించాలి. వారి పని తీరున బట్టి విద్యార్థులకు తగిన గ్రేడులను ఇవ్వవలెను.

## VI. కారణ కారక సంబంధాలు

9. ''మనదేశంలో లౌకికతత్వం ఆవశ్యకత ఎంతో ఉంది'' చర్చించుము?

10. బ్రిటిషు వారి పరిపాలన భారతదేశాన్ని ఏవిధంగా ప్రభావితము చేసిందో తెలియజేయుము?

11. ఉత్పత్తి సాధారణాలు చేసిన ఉత్పత్తే మూలధనం అని నీవు ఎట్లు చెప్పగలవు?

## V. మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన

12. పాఠ్య పుస్తకములోని పేజి.నెం.78లో గల పటాన్ని చూసి క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి?

i. మరాఠా ప్రాంతంలో గల నగరాలు ఏవి?

ii.  ఈ గుర్తు పటములో ఎవరి ప్రాంతాలను తెలుపుచున్నది.

iii. బ్రిటీషు ఆధీనంలో గల ప్రాంతాలు ఏవి?

iv. ఈ పటంలో గల బ్రిటీషు రాజ్యాలు ఏ సంవత్సరానికి చెందినవి?

v. బ్రిటీషు పాలిత ప్రాంతాలు ఏ తీరములో ఎక్కువగా ఉన్నాయి?

13. మీకిచ్చిన ఆంధ్రప్రదేశ్ పటంలో ఈ క్రింది వానిని గుర్తించుము.

ఎ. గోదావరి నది　　బి. కొల్లేరు సరస్సు　　సి. అదిలాబాదు

డి. నెల్లూరు　　ఇ. బంగాళాఖాతం

## VI. ప్రశంస మరియు సున్నితత్వం

14. అంటార్కిటికా ఖండంపై నిర్వహించబడుచున్న శాస్త్రీయ పరిశోధనలను గూర్చి నీకేమి తెలియును.